ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్ నిర్మాణానికి వ్యవసాయాభివృద్ధి, స్మార్ట్ ఫార్మింగ్, రైతుల సాధికారతే కీలకమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు కర్ణాటక, గుజరాత్‌లలో పర్యటిస్తారు. 15 వేల 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు.

3. దేశం తయారీ రంగం, పెట్టుబడులు, ఎగుమతులు, ఉపాధి రంగాలలో గణనీయమైన వృద్ధిని సాధించిందని 'నీతి ఆయోగ్' నివేదికను విడుదల చేసింది.

4. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఈరోజు మౌంట్ మౌంగనుయ్ వేదికగా నాలుగో వన్డే క్రికెట్ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్ ఉదయం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

PM - AGRICULTURE CONFERENCE

వికసిత్ భారత్ నిర్మాణానికి వ్యవసాయాభివృద్ధి, స్మార్ట్ ఫార్మింగ్, రైతుల సాధికారతే కీలకమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన 'భారత్ అగ్రికల్చర్ కాన్ఫరెన్స్'ను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తూ... వ్యవసాయం అనేది కేవలం వృత్తి కాదని, అది భారతదేశ సంస్కృతి, సంప్రదాయమని అభివర్ణించారు.

BYTE: PM MODI

కేవలం 12 నుంచి 13 ఏళ్ల వ్యవధిలో 50 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని, చిన్నకమతాల రైతులు, వ్యవసాయ కూలీలలో గ్రామీణ పేదరికం వేగంగా తగ్గిందని ప్రపంచ బ్యాంకు అధ్యయనాన్ని ఉదాహరిస్తూ ప్రధాని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా దేశ వ్యవసాయ రంగం వరుసగా దశాబ్ద కాలం పాటు సగటున 4 శాతానికి పైగా వృద్ధి రేటును సాధించిందని పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్లు, ఆహారపు అలవాట్లు, వాతావరణ పరిస్థితులు, సాంకేతికత మారుతున్న తరుణంలో రైతులకు సరికొత్తగా సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత దశాబ్ద కాలంలో తీసుకున్న చర్యల ఫలితంగా వార్షిక వ్యవసాయ ఎగుమతులు 4 లక్షల కోట్లు దాటాయని, ప్రస్తుతం పాలు, పప్పుధాన్యాలు, జనపనార, బియ్యం, చిరుధాన్యాల ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని, అలాగే గోధుమలు, పత్తి, పండ్లు, కూరగాయలు, చేపల ఉత్పత్తుల్లో రెండో స్థానంలో నిలిచిందని వివరించారు. పీఎం కుసుమ్ యోజన కింద దాదాపు 12 లక్షల సోలార్ పంపులను అందించామని, దీనివల్ల రైతులకు విద్యుత్ బిల్లులు తగ్గడంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా అదనపు ఆదాయం లభిస్తోందని పేర్కొన్నారు.

BYTE: PM MODI

NSD

PM-KARNATAKA GUJARAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు కర్ణాటక, గుజరాత్‌లలో పర్యటిస్తారు. ఈ ఉదయం ప్రధానమంత్రి స్వామి వివేకానంద యోగ అనుసంధాన సంస్థ ప్రధాన కార్యాలయ ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం తవరకెరె నుంచి ఐఐఎం బెంగళూరు మెట్రో స్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించడంతో పాటు, 15 వేల 600 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. మైసూర్‌లోని 'భారత్ వన్'లో మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. అలాగే సాయంత్రం 'కాస్మోస్-మైసూర్ ప్లానెటోరియం'ను ప్రారంభిస్తారు. బెంగళూరు-మంగళూరు-మడ్గావ్ వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైలును కూడా ప్రధాని ఈరోజు జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగా చామరాజనగర్, చిక్కమగళూరు, సకలేష్‌పూర్, సుబ్రహ్మణ్య రోడ్ రైల్వే

స్టేషన్ల పునరుద్ధరణ పనులతో పాటు గడగ్-హోస్పేట్ డబ్లింగ్ ప్రాజెక్ట్, రైల్వే విద్యుద్దీకరణ పనులను కూడా ప్రధాని జాతికి అంకితం చేస్తారు. పర్యటనలో భాగంగా రేపు గుజరాత్‌లోని బనస్కాంతాలో గల ప్రసిద్ధ శక్తి పీఠం అంబికాదేవి ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

NSD

VP- AP

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 31వ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు.

NSD

NITI AAYOG-PLI SCHEME

దేశం తయారీ రంగం, పెట్టుబడులు, ఎగుమతులు, ఉపాధి రంగాలలో గణనీయమైన వృద్ధిని సాధించినట్లు 'నీతి ఆయోగ్' కీలక నివేదికను విడుదల చేసింది. ఐఐఎం అహ్మదాబాద్ సహకారంతో రూపొందించిన ఈ నివేదికలో, 14 రంగాలకు చెందిన పీఎల్ఐ పథకాలు 2 లక్షల 40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాయని, దీనివల్ల 22 లక్షల 66 వేల కోట్ల విలువైన అదనపు ఉత్పత్తి, అమ్మకాలు జరిగాయని పేర్కొంది. అలాగే ఎగుమతులు 15 లక్షల 20 వేల కోట్లకు పైగా పెరిగాయి. ఈ పథకాల ద్వారా 14 లక్షల 15 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు సృష్టించబడ్డాయి. ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, టెలికాం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు అద్భుతమైన ప్రతిభ కనబరిచాయి. అయితే కొన్ని రంగాలలో మరింత మెరుగుదల అవసరమని నివేదిక పేర్కొంది.

NSD

NAIDU- UAE MIN

ప్రాంతీయ విమానయాన కార్యకలాపాలపై మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావం గురించి పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో సమావేశమయ్యారు. ఆపరేషనల్ సవాళ్లను ఎదుర్కొనేందుకు, సమన్వయంతో కూడిన పరిష్కారాల కోసం భారత్, ఒమన్, యూఏఈ

దేశాలతో కూడిన త్రిపక్ష కమిటీని ఏర్పాటు చేయడానికి అంగీకరించినట్లు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఫలితంగా ఈ నెలలో ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ICAO) మిడిల్ ఈస్ట్, ఆసియా-పసిఫిక్ ప్రాంతాల మధ్య జరగబోయే సాంకేతిక చర్చలకు మార్గం సుగమం చేసింది.

NSD

INDIA- INDONESIA TERRORISM

ఉగ్రవాదాన్ని అరికట్టడంలో ద్వైపాక్షిక సహకారం ఎంతైనా అవసరమని భారత్, ఇండోనేషియా దేశాలు పేర్కొన్నాయి. ఇరు దేశాల ఉగ్రవాద నిరోధక సంయుక్త కార్యవర్గ 7వ సమావేశం నిన్న న్యూఢిల్లీలో జరిగింది. అన్ని రూపాలలో ఉన్న ఉగ్రవాదాన్ని రెండు దేశాలు తీవ్రంగా ఖండించాయి. సమగ్రమైన, నిరంతర విధానంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు సమిష్టి అంతర్జాతీయ ప్రయత్నాలు అవసరమని పిలుపునిచ్చాయి. సరిహద్దు ఉగ్రవాద ముప్పు, రాడికలైజేషన్, ఉగ్రవాద నిధుల సమకూర్పు, ఆధునిక సాంకేతికతల సవాళ్లపై ఇరు దేశాలు చర్చించాయి. ఐరాస, ఆసియన్, బ్రిక్స్ వంటి వేదికలలో సహకారాన్ని బలోపేతం చేయడానికి అంగీకరించాయి. తదుపరి సమావేశాన్ని జకార్తాలో నిర్వహిస్తారు.

NSD

IND-NZ ODI

భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఈరోజు మౌంట్ మౌంగనుయ్ వేదికగా నాలుగో వన్డే క్రికెట్ మ్యాచ్ జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 7:30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉన్న భారత జట్టు, అదే విజయోత్సాహాన్ని కొనసాగించాలని భావిస్తోంది. కాగా, హామిల్టన్‌లో జరగాల్సిన మూడో వన్డే వర్షం కారణంగా రద్దయిన విషయం తెలిసిందే. మరోవైపు, ఈ సిరీస్‌లో తొలి విజయాన్ని నమోదు చేసి పుంజుకోవాలని న్యూజిలాండ్ గట్టి పట్టుదలతో ఉంది.

NSD

REV IMD EVE - WEATHER

అండమాన్ నికోబార్ దీవుల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే, హిమాచల్ ప్రదేశ్‌లో రానున్న రెండు రోజుల పాటు ఉరుములు,

మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. పశ్చిమ రాజస్థాన్, అండమాన్ నికోబార్ దీవుల్లో కూడా ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉంది.

NSD

SHUKLA MP-I 13.11.2026

PM - AGRICULTURE CONFERENCE

Prime Minister Narendra Modi has said that agricultural development, smarter farming and farmer empowerment are key to building a Viksit Bharat. Addressing Bharat Agriculture Conference in New Delhi, Mr Modi said, agriculture is India's culture and tradition.

(BYTE : PM MODI)

Illustrating the close link between agricultural growth and national progress through a widely discussed World Bank study showing that 50 crore Indians escaped poverty in just 12 to 13 years with a sharp decline in rural poverty among small farmers and farm laborers, the Prime Minister highlighted that this period coincided with India's agriculture sector achieving an average growth rate above 4 percent for the first decade since independence.

(BYTE : PM MODI)

Observing that farmers and agricultural experts understand the necessity of continuous policy and methodological evolution, the Prime Minister pointed out that as global markets, dietary habits, weather patterns, and technologies evolved over time, farmers needed to be empowered afresh. He asserted that merely filling the granaries of food grains is not enough. Highlighting the steps taken over the past decade to match the pace of global agricultural change and boost farm incomes through annual agricultural exports exceeding 4 lakh crore rupees, the Prime Minister noted that India now ranks first globally in the production of milk, pulses, jute, rice, and millets, and second globally in wheat, cotton, fruits, vegetables, and fish production. He said, these are not merely a few figures, they show how much the capability of India's farmers has increased.

Explaining that integrating the diverse agricultural revolutions under a comprehensive vision generates multiple income streams essential for future farming, the Prime Minister spotlighted the solar power revolution

under the PM KUSUM Yojana, which has provided nearly 12 lakh solar pumps to reduce electricity bills and enable farmers to earn revenue by generating solar power in their fields. He said, India offers growing opportunities in everything from agri-engineering to agri-startups and the focus is on empowering farmers to become agricultural entrepreneurs. Mr

Modi informed that India has spent 16 lakh crore rupees over the past 12 years to provide affordable fertilizers despite international price spikes caused by the ongoing war in Iran and the Gulf region.Saying that the programme is being held at a time when the country is celebrating festivals, Mr Modi highlighted that maximum Indian festivals are connected to agriculture. Mr Modi lauded the organisers for organising such a conference saying it a postive beginning.Around two thousand farmers from across India, alongside policymakers, diplomats, industry leaders, and agricultural scientists are attending the 2-day event. Approximately 20 progressive farmers and Padma Shri recipients are scheduled to share their innovation and resilience stories.

CB/ANUPAM/0358

SHUKLA MP-I 13.11.2026

PM-KARNATAKA GUJARAT

Prime Minister Narendra Modi will be on a two day visit to Karnataka and Gujarat beginning today. Mr Modi will participate in Golden Jubilee Celebrations of Prashanti Kutiram, the residential headquarters campus of Swami Vivekananda Yoga Anusandhana Samsthana (S-VYASA) this morning. In the afternoon, the Prime Minister will flag off and undertake a metro ride from Tavarekere to IIM Bangalore metro station. After this, Mr Modi will lay the foundation stone, inaugurate and dedicate to the nation various development projects worth over 15 thousand 600 crore rupees in Bengaluru. The Prime Minister will also travel to Mysuru where, he will participate in a tree plantation programme at Bharat Vann. In the evening, he will inaugurate COSMOS-Mysuru Planetarium. Tomorrow, Prime Minister will perform Darshan and Pooja at Ambaji temple in Banaskantha, Gujarat. Ambaji Temple is one of the 51 revered Shakti Peethas.

CB/ANUPAM/0500

SHUKLA MP-I 13.11.2026

PM - VANDE BHARAT

Prime Minister Narendra Modi will flag off the Bengaluru-Mangaluru-

Madgaon Vande Bharat Express today. The new service will provide passengers with a faster, more comfortable and convenient travel option along this important coastal and Western Ghats corridor. To mark the launch today, an inaugural special Vande Bharat Express will run between Sir M. Visvesvaraya Terminal, Bengaluru and Madgaon, while another special train will depart from Mangaluru Junction for SMVT Bengaluru. More from our correspondent:

(V/C-RISHU ENG/HIN)

"The 16-coach Bengaluru-Mangaluru-Madgaon Vande Bharat Express will comprise Executive Chair coaches and Chair Car coaches, offering passengers a modern and comfortable travel experience. The service will benefit passengers across Bengaluru Urban, Hassan, Dakshina Kannada, Udupi and Uttara Kannada districts, as well as South Goa. Its key features include bio-vacuum toilets with touch-free amenities, automatic doors, onboard infotainment systems, and revolving seats in Executive Class. The train will also have specially designed lavatories for Divyangjan passengers and can reach 100 kilometres per hour in just 52 seconds. The new Vande Bharat is also equipped with Kavach safety system, which is an indigenous Train Collision Avoidance System. It will improve connectivity for students, young professionals, entrepreneurs and business travellers, while supporting tourism in Coastal Karnataka and Goa. Rishu Jaiswal, Akashvani News, Mangaluru."

The Prime Minister will also inaugurate four redeveloped railway stations under the Amrit Bharat Station Scheme. These stations in Chamarajanagar, Chikkamagaluru, Sakleshpur and Subrahmanya Road will offer improved passenger amenities and promote local commercial activities and tourism in the region. Mr Modi will dedicate to the nation the 45-kilometre Bagalkot-Wandal railway line doubling section, forming part of the 284-kilometre Gadag-Hospet Doubling Project. He will also dedicate to the nation the electrification of the 55-kilometre Sakleshpur-Subrahmanya Road Ghat railway section.

CB/RISHU/0350

SKS NP-I 12.11.2026

NAIDU- UAE MIN

Civil Aviation Minister Ram Mohan Naidu today held a meeting with the Minister of Economy and Tourism of the United Arab Emirates (UAE), Abdulla Bin Touq Al Marri, amid the evolving geopolitical situation and its

impact on regional airspace operations. In a social media post, Mr Naidu said that they have agreed to establish a technical trilateral committee comprising India, Oman and the UAE to address operational challenges and work towards coordinated solutions. The meeting also set the stage for the upcoming technical discussions between the International Civil Aviation Organization's (ICAO) Middle East (MID) and Asia-Pacific (APAC) Regions later this month on the issue.<>**ARZOO/2246 HRS**

SHUKLA MP-I 13.11.2026

NITI AAYOG-PLI SCHEME

NITI Aayog has released the report titled Impact Assessment of PLI Schemes, prepared in collaboration with the Indian Institute of Management, Ahmedabad as the knowledge partner, highlighting significant growth in India's manufacturing, investment, exports and employment. According to the report, PLI schemes across 14 sectors have attracted investments of over two lakh 40 thousand crore rupees, generating incremental production and sales worth 22 lakh 66 thousand crore rupees and boosted exports to over 15 lakh 20 thousand crore rupees. The schemes have also generated more than 14 lakh 15 thousand direct and indirect jobs.

The government has allocated a total outlay of one lakh 91 thousand 49 crore rupees. The assessment highlights strong performance in electronics, pharmaceuticals, telecom and food processing. In the bulk drugs sector, India has moved from a trade deficit to a trade surplus. Domestic value addition in white goods has also increased from around 25 per cent to 55 to 60 per cent. The assessment also identifies areas requiring improvement, particularly in advanced chemistry cell batteries, textiles and IT hardware, while some sectors are still in their initial implementation stages.

Addressing the event, NITI Aayog Vice Chairman Dr Ashok Kumar Lahiri said that manufacturing is a key driver of economic transformation, employment generation and productivity growth. He emphasised that building a competitive and globally integrated manufacturing ecosystem is a national priority. Mr Lahiri said that the PLI scheme aims to encourage domestic and global companies to invest in India, expand production, achieve economies of scale and strengthen the country's manufacturing

competitiveness. NITI Aayog CEO Anurag Jain said the country's manufacturing sector has recorded an annual growth rate of 10.88 per cent in real terms over the last four years, with PLI schemes making a significant contribution. He added that the assessment would help identify areas requiring policy improvements and strengthen India's manufacturing ecosystem.

CB/**ANURAG/ANUPAM/0417**

SHUKLA MP-I 13.11.2026

INDIA- INDONESIA TERRORISM

India and Indonesia have underscored the importance of bilateral cooperation in preventing and countering terrorism. The 7th meeting of the India-Indonesia Joint Working Group on Counter-Terrorism was held in New Delhi yesterday. The meeting was co-chaired by Additional Secretary (Counter Terrorism) in the External Affairs Ministry Dr Suhel Ajaz Khan and Deputy for International Cooperation, National Counter Terrorism Agency of Indonesia, Dionnisius Elvan Swasono. Both sides strongly condemned terrorism in all its forms and manifestations and called for decisive and concerted international efforts to combat terrorism in a comprehensive and sustained manner. During the meeting, the two sides exchanged views on the domestic, regional, and global terrorism landscape and threat assessments, including cross border terrorism. They also discussed current and emerging challenges to counter-terrorism including countering radicalization and violent extremism conducive to terrorism, combating the financing of terrorism, emerging technologies for terrorist purposes. Both sides reaffirmed their commitment to strengthening cooperation in multilateral fora, including the UN, ASEAN, BRICS and FATF to combat global terrorism effectively. They agreed to hold the next meeting of the Joint Working Group on Counter-Terrorism in Jakarta.

CB/SHIVANG/0421

SANJIO EP-I 12.11.2026

REV IMD EVE - WEATHER

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Andaman and Nicobar Islands tomorrow. The Met Department has also predicted thunderstorms accompanied with lightning over Himachal Pradesh during the next **two** days. Similar weather conditions are

expected over West Rajasthan and Andaman and Nicobar Islands. Meanwhile, air quality in Delhi-NCR is in the Very Poor category. According to the Central Pollution Control Board, Delhi's Air Quality Index was recorded at 372 as of 7 PM today.

<><>ANURAG/SHIVANG/2030

SHUKLA MP-II 13.11.2026

IND-NZ ODI

In Cricket, India will take on hosts New Zealand in the fourth One-Day International in Mount Maunganui today. The match will begin at 7:30 AM Indian Standard Time. India, led by Shreyas Iyer, will look to continue their winning momentum after taking an unassailable 2-nil lead in the five-match series. The third ODI in Hamilton was abandoned due to rain. New Zealand will aim to bounce back and register their first win in the series.

CB/**PARAS/NET/0432**

SANJIO EP-I 12.11.2026

VP- AP

Vice President CP Radhakrishnan will visit Visakhapatnam, Andhra Pradesh tomorrow. During the visit, the Vice President will address the valedictory session of the 31st edition of the CII Partnership Summit.

<<<>>> SHIVANG/ 1743